

## శ్రీవారి సేవలో జవహర్‌రెడ్డి

**తిరుమల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం హృదయాలయ, శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రులను పరిశీలించారు.



# బీజేపీ ఎంపీని వెంటనే అరెస్ట్ చేయాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్**



**ప్రజాశక్తి-కుప్పం:** మహిళా మల్లయోధులు తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం కుప్పంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ దేశానికి బంగారు పతకాలు సాధించిన వీరు గత 6నెలల నుంచి ఆందోళన కొనసాగిస్తున్నారన్నారు. దేశంలోనూ, దేశం బయట వీరి పోరాటానికి పూర్తి మద్దతు లభిస్తోంది. ఇతరులకు నీతులు చెప్పే ప్రధాని మోడీ తన రాజకీయ ప్రయోజనాలకు మహిళలపై దారుణాలకు పాల్పడ్డ తన సొంత పార్టీ ఎంపీని వెనకేసుకొస్తూ ఇంత వరకు అరెస్టు చేయించకపోవడం సిగ్గుచేటన్నారు. కనీసం ఎంపీగా రాజీనామా చేయించకుండా, భారత పీనల్ కోడ్ కింద నేరాలకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసేంతవరకు ఆందోళన కొనసాగించాలని కోరుతున్నామని తెలిపారు. తమకు అన్యాయం జరిగిందని ఢిల్లీ నడిబొడ్డున ఉన్న జంతర్ మంతర్‌లో ఆందోళన చేస్తున్నా మోడీ ప్రభుత్వంలో చలనం రాలేదని, ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే ఢిల్లీ పోలీసులు కేసులు నమోదు చేసినా, ఎంపీని అరెస్టు చేయటానికి మోడీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని చెప్పారు. తప్పుడు ఆరోపణలు చేసి ప్రతిపక్షాల మీద దాడులు చేస్తూ అరెస్టులకు పూనుకుంటున్న మోడీ ప్రభుత్వం, తీవ్ర నేరానికి పాల్పడ్డ తన ఎంపీని వెనుకేసురావడం దారుణం అన్నారు. జనవరిలో మహిళా మల్ల యోధులు తమపై జరిగిన లైంగిక వేధింపులను వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఇటువంటి ప్రజా ప్రతినిధిని శిక్షించేంతవరకు పోరాడుతున్న మహిళా మల్ల యోధులకు అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు ప్రమీల, లలిత, కస్తూరి, మహిళలు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో 159 మంది ఆర్‌కె విద్యార్థులు




ప్రాంగణ ఎంపికలో ఉత్తీర్ణత సాధించిన ఆర్‌కె విద్యార్థులు

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** స్థానిక రుక్మిణి కృష్ణస్వామి కళాశాల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 159 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల కరెస్పాండెంట్ డికె బద్రి నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నై, బెంగుళూరు, హైదరబాద్‌కు చెందిన ప్రముఖ ఐటి సంస్థలైన టెక్ మహేంద్ర, ఆల్ ట్రస్ట్ టెక్నాలజీ, లైన్స్ కార్ట్ వంటి సంస్థలు మూడు రోజుల పాటు ఆర్‌కె కళాశాల్లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఇందులో టెక్ మహేంద్ర 82, ఆల్ ట్రస్ట్ టెక్నాలజీ 38, లెన్స్‌కార్ట్ 39, మొత్తం 159 మంది విద్యార్థులు 80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు వార్షిక వేతనం లక్షల్లో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు అర్హతలతో పాటు ఉద్యోగ నియామక పత్రాలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ కళాశాల పరిమిత సంఖ్యలో ఉత్తమ విద్యార్థులను అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు తెలిపారు. ప్రాంగణ ఎంపికలో అర్హత సాధించిన విద్యార్థులను హెచ్‌ఆర్‌లు నారాయణ, శివ, నాగేంద్ర కళాశాల వైఎస్ ప్రిన్సిపల్ అజయ్ అభినందించారు.

## రాయలసీమ ప్రాజెక్టులకు అన్యాయం

**ప్రజాశక్తి-పుంగనూరు:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడి హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయించి నేను చెప్పిన కంపెనీకి పనులు అప్పగిస్తే ఏడాదిలోపే 4 జిల్లాల్లోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డి సవాల్‌ను రాష్ట్ర యువ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త బోడే రామచంద్ర యాదవ్ స్వీకరించారు. శుక్రవారం పుంగనూరు సునంద నిలయం లో మీడియాతో రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పుంగనూరు అభివద్ధికి ప్రతిపక్ష నాయకులు ఎవరూ వ్యతిరేకం కాదని, నియంత పాలన సాగిస్తూ అభివద్ధి, ప్రాజెక్టుల పేరుతో మంత్రి పెద్దిరెడ్డి కంపెనీ దోపిడీకి మాత్రమే వ్యతిరేకం. ప్రతిపక్షాలు ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని, సీఎంతో మాట్లాడి మీకే పనులు అప్పగిస్తామని ఎంపీ మిథున్ రెడ్డి చెప్పిన మాటలకు కట్టుబడి ఉండాలన్నారు. పుంగనూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు హంద్రీనీవా జలాలు రానప్పుడు మేమేమి చేయాలని ఎంపీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 1987లో అంకురార్పణ జరిగిన హంద్రీ నీవా ప్రాజెక్టు పూర్తి అయి ఉంటే సగం రాయలసీమ సస్యశ్యామలమయ్యేది అన్నారు. 540 కిలోమీటర్ల కాలువలు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టుగా 23 పంపు హౌస్‌లతో, 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు వచ్చి నాలుగు జిల్లాల్లో చెరువులు నిండి రైతులు పంటలు సాగు చేసి ఆనందంగా ఉండేవారు అని చెప్పారు. సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి హంద్రీనీవా పై ఎందుకు శ్రద్ధ చూపలేదు. రాష్ట్రంలో నాణ్యతతో ఇరిగేషన్ ప్రాజెక్టులను అనేక కంపెనీలు చేస్తున్నాయి. పిఎల్‌ఆర్ కంపెనీ వలే 176 క్రిమినల్ కేసులు లేని చాలా కంపెనీలు ఉన్నాయి అని చెప్పారు. వెంటనే సీఎంతో మాట్లాడి నిధులు విడుదల చేస్తే తాను సూచించిన కంపెనీకి పనులు అప్పగిస్తే ఏడాది లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందివ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా ప్రజలపై చేస్తున్న రౌడీయిజం, ప్రాజెక్టుల పేరుతో జరుగుతున్న దోపిడీ, దౌర్జన్యాలు, అక్రమాలు గురించి అమెరికాలోని ఒక ఆర్గనైజేషన్ సర్వే చేసి మానవ హక్కుల ఉల్లంఘన ఆంధ్ర ప్రదేశ్ లో సాగుతోందని వెల్లడించారు. పుంగనూరు బైపాస్ రోడ్డును అడ్డం పెట్టుకొని మీరు, మీ అనుచరులు భూ దందా, వ్యాపారాలతో రూ. 1600 కోట్ల అవినీతి చేసిన విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. వాస్తవాలు తెలియాలంటే బైపాస్ రోడ్డు ప్రాంతాల్లోని భూముల ఈసీ తీస్తే విషయం తెలుస్తుంది అని తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి, పెద్దిరెడ్డి కుటుంబానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపడం ఖాయం అని జోష్యం చెప్పారు.

# రూ.4.17 కోట్లతో 111 ట్రాక్టర్లు పంపిణీ



వైఎస్ఆర్ యంత్రసేవ ట్రాక్టర్ల పంపిణీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** రైతులకు వ్యవసాయానికి పగటి పూటే 9 గంటలు విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుంటూరు నుంచి వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ప్రారంభోత్సవంలో భాగంగా ట్రాక్టర్‌ల పంపిణీ మెగా మేళా - 2 ను లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా జిల్లా స్థాయిలో పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన వర్చువల్ విధాన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, రాష్ట్ర ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, చిత్తూరు ఎంపీ యన్.రెడ్డెప్ప, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర పాలక సంస్థ మేయర్ అముద, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రా రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి రైతులకు పగటి పూటే తొమ్మిది గంటల నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2551 ట్రాక్టర్లు, 100 హార్వేస్టర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో లబ్ధిపొందుతున్న మొత్తం గ్రూపులు - 237, మొత్తం రాయితీ రూ.4.17 కోట్లు. ఈరోజు 111 గ్రూపు లకు 111 ట్రాక్టర్లను పంపిణీ చేయడం, ఇందుకు సంబంధించి రాయితీ రూ.2.90 కోట్లను, ఇతర పరికరాలకు సంబంధించి రాయితీ రూ.1.27 కోట్లు జరిగిందని తెలిపారు. జిల్లాలో రెండు విడతలకు కలిపి రూ.11.22 కోట్లని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రైతు పక్షపాతి అని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్టంలో అధికంగా వ్యవసాయ రంగం పై ఆధార పడి ఉన్నారని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర అందని, పంటల కోసం ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను రెండు నెలల్లో పూర్తి చేసి కుప్పం ప్రాంతంలోని అన్ని చెరువులను నీటితో నింపడం జరుగుతుందన్నారు. పడమటి ప్రాంతాల ప్రజలకు సాగు, తాగు నీరు అందించడానికి మూడు రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్టంలో 30 లక్షల ఇండ్లకు అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అందులో 22 లక్షల ఇండ్లు నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చాలా పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తుందని, కమ్యూనిటి హైరింగ్ సెంటర్ గ్రూపులకు రాయితీ పై ట్రాక్టర్లు పంపిణీ చేయడం జరిగిందని, కులాలు, పార్టీలు చూడకుండా రైతులందరూ ఉపయోగించుకొని అభివద్ధి చెందాలన్నారు. జడ్పీటీసీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత వ్యవసాయం రైతులకు పండగగా మారిందన్నారు. రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేయడం శుభ పరిణామమన్నారు. చిత్తూరు జిల్లాలో కూడా 237 గ్రూపులకు కాను 111 గ్రూపులకు ట్రాక్టర్లు ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వ మని తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఏటా రైతు భరోసా కింద డబ్బులు ఇవ్వడం, అలాగే ఆర్ బి కెల ద్వారా రైతులకు రాయితీ పై విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు సకాలంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మనకు ఇంత మేలు చేస్తుందని, రైతు సోదరులందరూ కూడా మన జగన్ మోహన్ రెడ్డి గారికి అండగా ఉండాలని తెలిపారు. చిత్తూరు ఎంపీ యన్.రెడ్డెప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల పట్ల సేవదప్తం లో ఆలోచించి రైతులకు వ్యవసాయ పనిముట్లు, ఎరువులు,విత్తనాలు అందజేయడం కాకుండా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిసిసిబి ఛైర్మన్ రెడ్డెమ్మ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి యొక్క ఉద్దేశమని, రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులందరూ సుభిక్షంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం మన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి, రైతు సంఘాలు లో ఉన్న రైతులందరికీ వైయస్సార్ యంత్ర సేవ పథకము ద్వారా ట్రాక్టర్లు అందజేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కి సంబంధించి వేరుశనగ విత్తనాలు మే మాసం నుండి రైతులకు అందజేస్తున్నారని తెలిపారు. డిఆర్ఓ.యన్.రాజశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ, ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓ రేణుక, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర పాల ఏకిరి కార్పొ రేషన్ ఛైర్మన్ మురళీ, నగర మేయర్ అముద పాల్గొన్నారు.

# రూ.33 కోట్లతో అభివృద్ధి పనులు

- విద్యతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



పూర్ణకుంభంతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

**ప్రజాశక్తి-కార్వేటినగరం:** గంగాధరనెల్లూరు నియోజకవర్గాన్ని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కషి చేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొటార్వేడులో రూ.40 లక్షలతో నిర్మాణం చేపట్టిన నూతన గ్రామ సచివాలయాన్ని సర్పంచ్‌లు సరళ, శీలారాణి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అదే విధంగా రూ.20 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న రెండు హిందూ ఆలయాలకు డిప్యూటీ సీఎం భూమి పూజ నిర్వహించారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జీడీనెల్లూరు వెనుకబడిన దళిత నియోజకవర్గమని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దత్తతకు తీసుకుని నియోజకవర్గం అభివద్ధికి రూ.కోట్లు వెచ్చించి పులివెందుల తరహాలో అభివద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. పెనుమూరులో కనికిరి వెంకటేశ్వర స్వామి ఆలయం, కార్వేటినగరం మండలం ఆకత్తూరు గ్రామంలో వెలిసిన వరద వెంకటేశ్వరస్వామి పురాతన ఆలయాన్ని టీటీడీలో విలీనం చేసి రూ. కోట్లు ఖర్చు పెట్టి అభివద్ధి చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో 74 హిందూ ఆలయాలు నిర్మాణానికి రూ.7కోట్ల 40 లక్షలు టీటీడీ ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా కార్వేటినగరం స్కంధ పుష్కరిణీలో నిరాలీ మండపం, కళ్యాణమండపంలో అదనపు గదులు నిర్మాణానికి రూ.1.70 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. 7 దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యానికి నోచుకోని కలికిరిండ్లు గ్రామం నుంచి ఎస్ఆర్ పేట వరకు రూ.20 కోట్లు వెచ్చించి బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టి బస్సు సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.33 కోట్లతో రోడ్డు సౌకర్యాలు లేని గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. గంగాధరనెల్లూరు, శ్రీరంగరాజపురం, కార్వేటినగరం మండలాలలో అత్యధికంగా ఆలయాల నిర్మాణానికి నిధులు వెచ్చించి అభివద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. సీఎం జగన్ దళిత నియోజవర్గాలను అభివద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. అదే విధంగా పేదరిక నిర్మూలన ఒక్క విద్యతోనే సాధ్యమని, విద్యాభివద్ధికి ఎన లేని కషి చేస్తున్నారని, అది ఓర్వలేని చంద్రబాబు సంక్షేమ పథకాలపై విషప్రచారం చేస్తున్నాడని అన్నారు. పలు అభివద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఆయన కుమార్తె కపాలక్ష్మికి సచివాలయ కన్వీనర్ వెంకటేష్ ఆధ్వర్యంలో పూలవర్షం కురిపించారు. అనంతరం సచివాలయ కన్వీనర్ వెంకటేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంత్రి కేక్ కట్ చేసి ఆశ్వీరదించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండలపార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, రాష్ట్ర మొదళియార్ సంఘం డైరెక్టర్ సుగుణ, ఎంపీటీసీ విమల, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, రాష్ట్ర యువత అధ్యక్షుడు ధనంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు




**ప్రజాశక్తి-వి.కోట:** రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలకు అందజేస్తున్నామని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కొంగాటం పంచా యతీ పడిగల కుప్పం సచివాలయ పరిధిలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మీ గడప వద్దకే మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని సర్పంచ్ అనిత జయరాం రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడచిన నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నా యా లేదా అని క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. విభూది ఎల్లాగరం, అత్రపల్లి, మహమ్మద్ పురం, సందగట్టు, పసల మంద గ్రామాల్లో ఈ పర్యటన కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తోందని తెలిపారు. సామాజిక భద్రతా, పింఛన్లు అందించడంలో దేశానికి ఆదర్శంగా రాష్టం నిలిచిందన్నారు. నాడు-నేడు పనులతో ప్రభుత్వ బడుల రూపురేకలు మార్చి, కార్పొరేట్‌కు దీటుగా పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. రైతుల కష్టాలు గుర్తించి వారికి మెరుగైన సేవలు అందించడంలో రైతు పక్షపాతిగా ముఖ్యమంత్రి నిలిచారన్నారు. మహిళల్లో ఆర్థిక చైతన్యం తీసుకొచ్చేందుకు చేపట్టిన కార్యక్రమాలతో మహిళలు రాష్ట్రంలో ఆర్థిక శక్తిగా ఎదిగారన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి, రెస్కో మాజీ ఛైర్మన్ ఆర్‌హెచ్ జయరాం రెడ్డి, ఎంపీటీసీలు కమలనాభం, సమద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**బంగారుపాళ్యం:** పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదే అని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని గుంతూరు సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందే విధంగా వాలంటీర్లు చేపడుతున్న విధులే దీనికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, తహశీల్దార్ బెన్ రాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**పజాశక్తి-చిత్తూరు అర్బన్:** వ్యవసాయ, అనుబంధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో వ్యవసాయ, అనుబంధ శాఖలైన మత్స్య, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక, ఏపీఎంఐపీ, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులతో సంబంధిత శాఖలలో జరుగుతున్న అభివద్ధి సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మత్స్య శాఖతో చేపట్టే కార్యక్రమాలు, నిర్దేశించిన లక్ష్యాలను డిడి వివరించారు. పట్టు పరిశ్రమ శాఖతో జిల్లా, డివిజన్లలో, మండలాల్లో జరుగుతున్న కార్యక్రమాలను జిల్లాలో ఈ సంవత్సరం మూడు వేల ఎకరాల్లో పట్టు సాగు చేసేలా లక్ష్యం పెట్టుకున్నట్లు పరిశ్రమ శాఖతో రైతులకు అందించే సేవలు గురించి డిడి వివరించారు. పశుసంవర్ధక శాఖతో జిల్లాలో జగనన్న చేయూత ద్వారా గ్రామ స్థాయిలో లబ్ధిదారులను గుర్తించడం, పశువులలో వచ్చే వ్యాధులపై ముందుగానే రైతులకు అవగాహన కలిగించడం, డివిజన్లలో, మండల స్థాయిలలో నిర్వహించే కార్యక్రమాల గురించి జెడి వివరించారు. ఎపియంఐపితో నిర్వహించే డ్రిప్ పరికరాలు అవసరమైన రైతులకు సకాలంలో అందించే కార్యక్రమాలను వివరించారు. ఉద్యాన శాఖతో రైతులకు మేలు రకమైన కూరగాయలు, పండ్ల తోటల పెంపకంపై రైతులకు ఇచ్చే సలహాలు, సూచనలు, నిర్దేశించిన లక్ష్యాలను డిడి కలెక్టర్‌కు వివరించారు. వ్యవసాయ శాఖతో జిల్లాలో చేపట్టే కార్యక్రమాలు ఈ క్రాపింగ్, పొలం బడి, తోట బడి, ప్రకతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కలిగించడం వంటి అంశాలకు సంబంధించి డీఏఓ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు డివిజన్లు, మండలాల స్థాయి అధికారులకు నిర్దేశించిన లక్ష్యాల వివరాల జాబితాను కలెక్టర్‌కు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి లక్ష్యాలను డివిజన్లు, మండలవారీగా నిర్దేశించాలని లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. పలమనేరు డివిజన్, కుప్పం ప్రాంతంలో మిలెట్ కు సంబంధించి 20 వేల హెక్టార్లలో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ డీఏఓను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకష్ణ, ఉద్యాన శాఖ డిడి మధుసూధన్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ డిడి శోభారాణి, పశు సంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, మత్స్య శాఖ డిడి రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 298 అక్రిడిటేషన్ కార్డుల మంజూరు



జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్:** జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు 2023 - 2024 రెండు సంవత్సరాల కాల పరిమితితో 298 మందికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ సగిలి షన్మోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2 సంవత్సరాల కాలపరిమితితో జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు 38 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్ ) డిపార్ట్‌మెంట్ తేది.30.03.2023 జారీ చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా నిబంధనల మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రింట్, ఎల్రక్టానిక్ మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, పీరియాడికల్, వెటరన్ పాత్రికేయులలో అన్ని నిబంధనలు పూర్తి చేసిన వారికి మొదటి విడతలో 298 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ మంజూరు కాని వారికి జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించిన పిదప తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో జర్నలిస్ట్ బస్‌పాస్ ఎలిజిబుల్ అయ్యేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్, డిఐపిఆర్‌ఓ బి.పద్మజ, కమిటీ సభ్యులు సాక్షి సీనియర్ రిపోర్టర్ శివప్రసాద్, ది హిందూ సీనియర్ రిపోర్టర్ ఉమాశంకర్, కురుక్షేత్రం రిపోర్టర్ వెంకటరత్నం, టివి 9 రిపోర్టర్ జయరాజ్, సాక్షి టివి కెమెరామెన్ శ్రీకాంత్, ప్రజాశక్తి ఫోటోగ్రాఫర్ సురేంద్ర రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఓంకార్, ఎపిఎస్ఆర్‌టిసి పర్సనల్ ఆఫీసర్ సెహజాన్, హౌసింగ్ శాఖ మేనేజర్ దొడ్డప్ప, ఇన్‌ఛార్జ్ డిఎం అండ్ హెచ్ఓ రాజశేఖర్ రెడ్డి, ఎపిఐ వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధంగా మొక్కజొన్న విత్తనాలు



**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో పశుగ్రాస కొరత తీర్చేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన జొన్న, మొక్కజొన్న విత్తనాలను రాయితీపై అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయని సహాయ సంచాలకులు శ్రీనివాస నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఐదు కేజీల మొక్క జొన్న విత్తనాలు రూ.340 ఉండగా ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో రూ.85 లకు అందజేస్తుందని, అదేవిధంగా జొన్న విత్తనాలు ఐదు కేజీల బ్యాగు రూ.358లు ఉండగా ప్రభుత్వం 75 శాతం రాయితీతో రూ.90 లకు అందజేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు వేసవిలో పశుగ్రాస కొరత లేకుండా పశువులకు మేత అందజేసేందుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారిణి చందన ప్రియ, జెవిఐ అనూష, తేజ, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటలతో అలరించిన చిన్నారులు



**ప్రజాశక్తి-సోమల:** మండల కేంద్రమైన సోమలలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన సంబరాలు కార్యక్రమంలో చిన్నారులు శుక్రవారం ఆట, పాటలతో అలరించారు. గ్రంథాలయ అధికారి రామకృష్ణ చిన్నారులతో ఆటలు ఆడించి, జానపద గేయాలను పాడించి వారిని వేసవి విజ్ఞాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొనేలా చేస్తున్నారు.

## ప్రభుత్వ బడిలో ఆంగ్ల మాధ్యమం



**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** ప్రభుత్వ బడిలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినట్లు తుంబకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం మండలంలోని తుంబ కుప్పం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి బడిఈడు పిల్లలని గుర్తించి బడిలో చేర్చే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య, డిజిటల్ వర్చువల్ పద్ధతిలో బోధన, పిల్లలకి అవసరమైన విద్యాకిట్లు, అమ్మ ఒడి, మధ్యాహ్నపు రుచికరమైన భోజనం, ఆటస్థలం వంటి ఎన్నో వసతులు ఉన్నాయని పిల్లల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ, శ్రీదేవి, అమ్ములు, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## 5న మామిడి పంట వేలం

**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని ఆవులపల్లి పంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 46/2 నందు 2.78 సెంట్లు భూమిలో సుమారు 1/50 సెంట్ల విస్తీర్ణంలో మామిడి తోటలో బెంగుళూరు రకం 20, నీలం రకం 10 మామిడి చెట్లలో పరిపక్వ దశలో ఉన్న సుమారు మూడు నుంచి ఐదు టన్నుల ఫల సాయం వచ్చు మామిడి కాయల పంటను ఈనెల 5వ తేదీ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా పంటవేలం జరుగుతుందని ఈ వేలంలో పాల్గొనదలచిన వారు కార్యాలయ సిబ్బంది సూచించిన మేర నగదు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి శుక్రవారం తెలిపారు.

## అన్నెమ్మగారి పల్లెలో 104 సేవలు



**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని అన్నెమ్మ గారి పల్లి గ్రామంలో శుక్రవారం 104 సేవలను గ్రామస్తులకు అందజేసినట్టు వైద్యాధికారిణి రమ్యశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో బిపి, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న రోగులకు 104 వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, మాత్రలను పంపిణీ చేసినట్టు తెలిపారు. గ్రామంలో 60 మందికి వైద్య పరీక్షలు అందజేశారు. సూపర్‌వైజర్ చంద్రమ్మ, ఎమ్ఎల్‌హెచ్‌పి శోభ, ఎఎన్ఎం రేవతి, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి తాళాలు



**ప్రజాశక్తి-ఐరాల:** మండలంలోని చెంగనపల్లె గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి శుక్రవారం గ్రామస్తులు స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తాళాలు వేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం, అంగన్‌వాడీ టీచర్ ఏర్పాటు చేయాలని పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికే పలుమార్లు మండల, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇన్‌ఛార్జ్‌లను మాత్రమే కేటాయిస్తున్నారని, దీంతో మరింత ఇబ్బందులు పడుతున్నామని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను నర్సరీలో చేర్పించాలంటే రూ.వేలు ఫీజులుగా అడుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి అంగన్‌వాడీ కేంద్రం, అంగన్‌వాడీ టీచర్‌ను ఏర్పాటు చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగనన్న లేఅవుట్ల బిల్లులు చెల్లించకపోతే ఎలా?

**మండల మీట్‌లో డీఈని ప్రశ్నించిన పెద్దకాల్వ సర్పంచ్**





**ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:** జగనన్న లేఅవుట్లకు గుట్టను యంత్రాలతో చదును చేయమని తనను ప్రోత్సహించి పనులు పూర్తి అయినా వాటి బిల్లులు చెల్లించక పోతే నా పరిస్థితి ఏం కావాలని డీఈ వెంకటేశ్వర్లను పెద్ద కాల్వ సర్పంచ్ ఏకాంబరం ప్రశ్నించారు. గంగాధరనెల్లూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపిపి అనిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెజ్జుపల్లె సర్పంచి హరి ప్రసాద్ మాట్లాడుతూ వారంలో నాలుగైదు రోజులు మా గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని, దీంతో గ్రామంలో ప్రజలు ఏం కావాలని ధ్వజమెత్తారు. చిన్న వ్యాపంజేరి వద్ద స్థానికులకే భూ పట్టాలు పంపిణీ చేయాలని వేపంజేరి ఎంపిటిసి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిందుమాలతి మాట్లాడుతూ అన్నిరకాల సౌకర్యాలతో అంగన్‌వాడీ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, సర్పంచులు ఎంపిటీసీలు ఆయా గ్రామాల్లోని చిన్నారులను చేర్పించేందుకు సహకారం అందించాలని కోరారు. తహశీల్దార్ ఇన్బనాధన్ మాట్లాడుతూ గంగాధర నెల్లూరు మండలంలో ఇప్పటికే కొంతమంది వ్యక్తులు భూములు సాగుచేస్తూ అనుభవంలో కొనసాగుతున్న రైతులను 235 మందిని గుర్తించామని వారికి 255 ఎకరాలు భూపంపిణీ లో అందించనున్నట్లు చెప్పారు. వెటర్నరీ డాక్టర్ నాగాంజనేయులు మాట్లాడుతూ పాడిఆవులకు అత్యవసర పరిస్థితి ఏర్పడితే 1962 టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సర్పంచులు, ఎంపీటీసీలు తెలిపిన వాటిపై సంబంధిత అధికారులతో పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కమలాకర్ రెడ్డి, ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబి పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు



**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరు పట్టణంలో రైతులకు ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్ల మెగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మొగశాల రెడ్డెమ్మ మాట్లాడుతూ రైతన్నలు బాగుండాలన్న ఉద్దేశంతో వారికి అవసరమైన వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు అందజేస్తున్న ఈ పరికరాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని, రైతులు వారికి కావాల్సిన సమయంలో వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రతి ఆర్బీకే పరిధిలో ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్ కింద రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్బీకే పరిధిలోని రైతులు అందరూ ఒక గ్రూపుగా ఏర్పడి.. వాళ్లు ఒక కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ కిందకు వచ్చి.. తక్కువ ధరకే వ్యవసాయ యంత్రాలు, పరికరాలను పొందవచ్చన్నారు. దీని వల్ల గ్రామంలోని రైతులందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బైరెడ్డిపల్లి మండలంలోని అన్ని ఆర్బీకే లకు ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు. రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా 'కంచి గరుడసేవ'



**ప్రజాశక్తి-నగరి:** పట్టణ పరిధిలోని శ్రీదేవీ, భూదేవి సమేత కరియమాణిక్య స్వామి ఆలయంలో శుక్రవారం కంచి గరుడ సేవ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. నేత్రపర్వంగా అలంకరించిన గరుడవాహనంపై దేదీప్యమానంగా అలంకరించిన కరియమాణిక్యుని మాడ వీధుల్లో ఊరేగించారు. తిరుమల దేవస్థానం ఏర్పాటుచేసిన తూర్పు గోదావరి జిల్లా యువకుల కోలాటాలు, రాజమండ్రి వారి పండరి భజన బందాలు, బ్యాండు వాయిద్యాల నడుమ మాడ వీధుల్లో కంచి గరుడ వాహనంపై కరిమాణిక్య విహారం జరిగింది. ఊరేగింపుగా వస్తున్న స్వామివారిని దర్శించుకోవడానికి మాడవీధుల్లో భక్తులు బారులు తీరారు. ఫలపుష్పాలు, కొబ్బరి కాయలు సమర్పించి కర్పూర హారతులు స్వీకరించారు. కుంకుమ ప్రసాదాలను అందుకున్నారు. మండుటెండను సైతం లెక్కచేయక ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు ప్రతి వీధిలోనూ నివాసితులు మజ్జిగ, శీతలపానీయాలు, తాగునీరు అందించి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం శ్రీవారిని ఆలయానికి చేర్చారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో నాగరత్నమ్మ, సూపరింటెండెంట్ రమేష్, ఇన్‌స్పెక్టర్లు వెంకటరమణ, గుణశేఖర్, కిషోర్‌బాబు, జానకి, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ నేతత్వంలో స్కౌట్ విద్యార్థులు, ఆలయ సేవకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ కమ్మపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ధ్వజస్తంభ ప్రతిష్ఠ, వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు ఎనిమిది రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి నిర్వాహకులు శుక్రవారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 3, 4వ తేదీలలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠ సాయంత్రం 6 గంటలకు పుణ్యా హవచనం, రక్షాబంధనం, తీర్థ ప్రసాద వినియోగం, 5వ తేదీ సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, విశ్వక్సేన పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, 6వ తేదీ ఉదయం మంత్రపుష్పం, సాయంత్రం చిన్న శేష వాహన ఊరేగింపు, 7వ తేదీ 108 కలశములతో ఏకాదశ ఫల రసఫలములతో ఉత్సవమూర్తులకు అభిషేకం, సాయంత్రం 8 గంటలకు శ్రీవారి రాయబార మహోత్సవం, 8వ తేదీ 10 గంటలకు శ్రీవారి శాంతి కళ్యాణం, రాత్రి శ్రీవారి గరుడ వాహన ఊరేగింపు, 9వ తేదీ సుప్రభాత వేద స్వస్తి, మహా సుదర్శన హోమం, సాయంత్రం అశ్వవాహన ఊరేగింపు, 10వ తేదీ మహాకుంభాభిషేకం, చక్రస్నానం, పుష్పయాగం, పవళింపు సేవ, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయని దేవాలయ కమిటీ తెలిపారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ, వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి కపకు పాత్రులు కావాలని కోరారు.

# గ్రామాల్లో తగ్గని జ్వరాలు



**ప్రజాశక్తి-విజయపురం:** మండలంలోని మల్లారెడ్డి కండ్రిగ గ్రామంలోని ప్రజలను విష జ్వరాలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ గ్రామంలో 80 కుటుంబాలుంటే సుమారు 41 కుటుంబాలు జ్వరాలతో భయాందోళనకు గురవుతున్నారు. గ్రామం నుంచి ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు విజయపురం కనకమ్మ సత్రం, తిరుత్తని ఆసుపత్రికి వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రెండు పర్యాయాలు వైద్య శిబిరం నిర్వహించినప్పటికీ జ్వరం తీవ్రత తగ్గుముఖం పట్టలేదని వారు వాపోతున్నారు. గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా వైద్య పరీక్షలు నిర్వహించినా పాజిటివ్ రాలేదని వైద్య సిబ్బంది సోమశేఖర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల ఇలా జ్వరాలు బారిన పడుతున్నారని వైద్యాధికారులు చెప్తున్నా నమ్మకం కలగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వేలకు వేలు ఆసుపత్రిలో ఖర్చులు చేస్తున్నా ఫలితం రావడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో పది రోజుల్లో వేరువేరు కారణాలతో ముగ్గురు మత్యువాత పడటం కూడా కలిసి వేస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మలేరియాపై అవగాహన

**ప్రజాశక్తి-యాదమరి:** దోమలను నివారిద్దాం మలేరియా నుంచి మనల్ని మనం కాపాడుకుందాం అని యాదమరి సిహెచ్ఓ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 180 కొత్తపల్లి గ్రామంలో మలేరియాపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం సిహెచ్ఓ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలతోనే మలేరియా వస్తుందని ప్రజలకు తెలిపారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే మలేరియా రాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమతెరలు వాడాలని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి విష్ణు ప్రియ, మహిళా ఆరోగ్య కార్యకర్త విమల, పంచాయతీ కార్యదర్శి కుమార్, ఆశా కార్యకర్త ముని లక్ష్మి, అంగన్ వాడీ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామ పరిధికి చెందిన మిట్టపల్లి, ఊటుపల్లి, ఎన్జీపురం గ్రామాలలో శుక్రవారం నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ భాషా మసూద్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎల్ఎం అనిల్, ప్రభు, లోకేష్, మణి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి




**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** నిబంధనలు పాటించి మీ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని స్థానిక ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తాగి వాహనాలు నడిపితే ఎంతటి ప్రమాదమో, ఒకవేళ ప్రమాదానికి గురైతే మీ కుటుంబం అనాథలవుతారని తెలిపారు. 55 మంది ద్విచక్ర వాహనదారులకు రూ.130 రూపాయల చొప్పున జరిమానా విధించామన్నారు. వాహనదారుడు ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సరిహద్దుల గుర్తింపుకే సర్వే



**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని అన్నెమ్మగారి పల్లి, పేటూరు పంచాయతీల పరిధిలోని అటవీ, రెవెన్యూ సరిహద్దు సమస్య పరిష్కారానికి శుక్రవారం రెవెన్యూ, అటవీ శాఖ జాయింట్ సర్వేని ముచ్చు కాలువ సమీపంలో నిర్వహించారు. నిత్యం సరిహద్దుల సమస్యలు వస్తుండటంతో ఎంతవరకు రెవెన్యూ, అటవీ ప్రాంతం సరిహద్దులు ఉన్నాయో తెలుసుకునే ఉద్దేశంతో పెద్దపంజాణి, సోమల, అటవీశాఖ సిబ్బందితో జాయింట్ సర్వే ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ బాలకష్ణారెడ్డి, తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి, పెద్దపంజాణి తహశీల్దార్ హనుమంత్ నాయక్, రెవెన్యూ, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## టపాసుల దుకాణ పరిశీలన



**ప్రజాశక్తి-విజయపురం:** మండలంలోని మహారాజపురం గ్రామంలో టపాసుల దుకాణాన్ని నగరి రూరల్ సీఐ రాజశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికారికంగా టపాసుల దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు. టపాసుల దుకాణంలో తయారీ, నిల్వలు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఇష్టానుసారంగా టపాసులను జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశంలో నిల్వ చేయడంతో, వాతావరణంలో మార్పులు కారణంగా మెరుపులు, ఉరుములు తీవ్రస్థాయిలో ఏర్పడినప్పుడు టపాసులు గోడౌన్‌లో పేలి, ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని సూచనలు ఇచ్చారు. అలాగే పొన్నూరు మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్ షాపులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లోకనాథం పాల్గొన్నారు.

## 6న వాలంటీర్ల సన్మానం

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండల కేంద్రంలోని లక్కనపల్లి గ్రామపంచాయతీలో శనివారం జరగవలసిన వాలంటీర్ల సన్మానం ఈనెల 6వ తేదీకి వాయిదా వేసినట్లు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందించే చేరువలో నిమగ్నమైన వాలంటీర్లును ఆన్లైన్ ద్వారా గుర్తించి వారిని సన్మానించాలని ప్రభుత్వం ఆదేశించారు. జరగనున్న వాలంటీర్ల సన్మాన కార్యక్రమానికి ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఎంపీపీ మొగసాల రెడ్డప్ప హాజరుకానున్నట్లు వారు తెలిపారు. సచివాలయ సిబ్బంది, సర్పంచులు హాజరుకావాలని వారు కోరారు.

## కచ్చితమైన తూకం వేయాలి



**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** మామిడిని కచ్చితమైన తూకం వేయాలని డిప్యూటీ డైరెక్టర్ ఆర్టికల్చర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిమోజిపల్లి బాలాజీ రెడ్డి మామిడి ర్యాంపు తనిఖీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కచ్చితమైన తూకం ధరలు అందించాలని ఉద్దేశంతో మామిడి సదస్సు పెట్టి ప్రత్యేక అధికారులను నియమించారని రైతు మామిడి కోత కోసి తరలించినప్పుడు అధికారి ద్వారా తూకం ధర నిర్ణయించాలని అన్నారు. తూకంలో వ్యత్యాసాలు కనపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నూర్ అహ్మద్, ర్యాంపు యజమాని బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్‌పై కోడిగుడ్ల దాడి పిరికిపంద చర్య

**ప్రజాశక్తి-యాదమరి:** లోకేశ్‌పై వైసీపీ మూకల కోడిగుడ్ల దాడి పిరికిపంద చర్య అని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వినాయకం గౌండర్, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కొల్లూరు పూర్ణచంద్రరావు, జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి పత్తిపాటి భగవతిలు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ప్రభంజనంతో వైసీపీ నేతల వెన్నులో వణుకు పుడుతోందని తెలిపారు. వైసీపీ అల్లరి మూకలు చిల్లర వేషాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపుతారని తెలిపారు. దాడులకి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాశక్తి-నగరి:** దాడులు చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శరవణను ఆయన పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ నగరి రూరల్ మండలం బీరకుప్పం పంచాయతీ కావేటిపురంకు చెందిన శరవణను కర్రలతో మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన వైసీపీ ఎంపీటీసీ భర్త చంద్రారెడ్డి, అతని అనుచరులను శిక్షించాలన్నారు. సామాన్య యువకులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తుంటే పోలీసులు తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి వదిలేయడం సిగ్గుచేటని, ప్రజలకు న్యాయం చేయలేని, వారికి అండగా వుండలేని వారు ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లాలని సూచించారు.

## ఎమ్మెల్సీని కలిసిన ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం



**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** పలమనేరు నియోజకవర్గంలోని జల్లిపేట గ్రామంలో ఓ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్‌ను, వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రమణ్యం శుక్రవారం కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో టీడీపీ పటిష్టత, వైసిపి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి జరుగుతున్న నిరంకుశ రాజకీయాలు, రాష్ట్రంలో అభివద్ధికి, సంపద సష్టికి ప్రాధాన్యత ఇవ్వకుండా అప్పులు చేసి ప్రజలకు పంచుతూ ప్రజల నెత్తిన భారం మోపుతున్న వైసిపి ప్రభుత్వం విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారని చెప్పారు. కార్యక్రమంలో మనోహర్, గిరిధర్, గోపాల్, పెద్దబ్బ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య



**ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం:** ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బండి లలిత కుమారి అన్నారు. శుక్రవారం బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రచార నిమిత్తం గ్రామాలలో తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీ నుంచి తరగతుల నిర్వహణ జరుగుతున్నాయని, అడ్మిషన్లకు మండలంలోని పదవ తరగతి పాసైన బాలికలు త్వరపడి తమకు నచ్చిన బైపీసీ, ఎంపీసీ గ్రూపులలో చేరవచ్చు అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, శివాల గోవర్ధన్ రెడ్డి, బండి ప్రభాకర్ రెడ్డి, లావణ్య, హేమలత, మాధవి పాల్గొన్నారు.

## ఘనంగా బలిబండి కూడు



**ప్రజాశక్తి-కార్వేటినగరం:** మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో వెలిసిన శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక మహా భారత ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బలిబండి కూడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కులున్న భక్తులు వేపాకులతో అలంకరించిన ఎడ్ల బండ్లతో ఆలయ ప్రాంగణానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో భీముని వేషధారి ఎడ్ల బండిపైకి ఎక్కి బకాసురునికి బండి కూడు తీసుకువెళ్లే ఘట్టాన్ని భక్తులకు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ క్రమంలో భాగంగా శ్రీద్రౌపదీ అమ్మవారితో పాటు, భీమ, అర్జున, నకుల, సహదేవులు, శ్రీకష్ణ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ఆవరణంలో ప్రత్యేక వాయిద్యాల నడుమ ఊరేగించారు. భక్తులు అమ్మవారికి కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. బలి బండి కూడూ ఉత్సవానికి ఉభయదారులుగా స్వర్గీయ షణ్ముగం కుమారులు గోపీ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## విలేకరులపై కేసులను తొలగించాలి



**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** వెదురుకుప్పం పాత్రికేయులపై అన్యాయంగా బనాయించిన కేసులను వెంటనే తొలగించాలని, ఎస్ఐ లోకేష్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జ్ యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండల కేంద్రంలో న్యాయం చేయాలని జనసేన పార్టీ నాయకులు ఆమరణ నిరాహారదీక్షకు పూనుకున్నారు. ప్లకార్డులు చేతబట్టి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయం జరిగే వరకు ఈ దీక్షను విరమించబోమని యుగంధర్ పొన్న తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మహిళలందరూ సంఘాలలో చేరాలి'

**ప్రజాశక్తి-సోమల:** మహిళా సంఘాలలో అర్హత కలిగిన ప్రతి ఒక్క మహిళా సభ్యురాలు అయి ఉండి సంఘాన్ని బలోపేతం చేస్తూ ఆర్థికంగా వద్ధి చెందడానికి బ్యాంకు రుణాలు పొంది సకాలంలో చెల్లించి సమాజంలో ఉన్నత స్థితికి చేరాలన్నదే స్వయం సహాయక సంఘాల ముఖ్య ఉద్దేశమని ఏపీఎం శివ అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనం వద్ద మహిళా సంఘాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కనీసం 10 అడుగుల మేర కూడ సాగకనే ఫోటోలకు ఫోజులిచ్చి మమ అనిపించడం గమనార్హం. కార్యక్రమంలో సిసి, సంఘమిత్ర, మహిళలు పాల్గొన్నారు.